జయజయ శంకర



హరహర శంకర

శాంకర సంవత్సరం 2533

సంపుటి : 3 సంచిక : 5 & 6

# శ్రీ కామకోటి వాణి

శ్రీ విశ్వావసునామ వైశాఖ - జ్యేష్ఠ మాసం, మే - జూన్ 2025



శ్రీ కంచికామకోటి పీఠం, కాంచీపురము



# కంచిపీఠానికి నవశకం


**ఇష్టప్రాప్త్యనిష్ట పరిహారయోః అలౌకికముపాయం యో వేదయతి స వేదః...**

మంచిని పెంపొందించడానికి, చెడును తొలగించడానికి అలౌకికమైన ఉపాయాన్ని తెలియజేసేది వేదం. వేదాలు భగవత్ప్రాప్తికి సోపానాలైన కర్మలనే కాకుండా.. లౌకిక జీవితానికి తోడ్పడే సదాచారమనే ధర్మాన్ని కూడా బోధిస్తున్నాయి. అసలు వేదమంతా ధర్మాన్ని మాత్రమే ఉపదేశిస్తోందంటూ 'వేదోఖిలో ధర్మమూలమ్' అని ఋషులు నిర్ణయం చేశారు. అటువంటి వేదజ్ఞానం భారతదేశ సంస్కృతిని, సంప్రదాయాన్ని ప్రభావితం చేస్తూ ఈ జాతి ఖ్యాతిని ఇనుమడింపజేసింది. అందుకనే భారతదేశం 'వేదభూమిగా, యోగభూమిగా, కర్మభూమిగా' పిలువబడుతోంది.



## మోక్షపురి...కాంచీపురి

ఈ యుగంలో దేశం నలుమూలలకూ సంచారం చేసి తన ఉపదేశాల ద్వారా, రచనల ద్వారా ధర్మాన్ని వ్యాప్తి చేసిన జగద్గురువు ఆదిశంకరులు. జగత్తు ఉన్నన్ని రోజులు ఆయన బోధనలు వ్యవహారంలో ఉంటాయి. ఆయన అపురూప సృష్టి... మఠాల స్థాపన. దక్షిణంలో శృంగేరి శారదాపీఠం, తూర్పున జగన్నాథ పూరీలో గోవర్ధనమఠం, పశ్చిమంలో సముద్రతీరాన ద్వారకాలో కాళికామఠం, ఉత్తరాన బదరీనాథ్ సమీపాన జ్యోషిమఠ్ ఏర్పాటు చేశారు. ఆదిశంకరులు తమ అవతార సమాప్తి సమయాన కాంచీపురంలో కామకోటిపీఠాన్ని నెలకొల్పి, ఆ క్షేత్రంలోనే శివైక్యం చెందారని తెలుస్తున్నది. కాంచీపురి మోక్షపురిగా వెలసింది. కంచి శివక్షేత్రమూ, విష్ణుక్షేత్రమూ కూడా. కామాక్షీ విగ్రహం బిందు స్థానంగా అనేక ఇతర దేవాలయాలను కూడా ఆదిశంకరులు నిర్మింపజేశారు. ఈ మఠాల నిర్వహణ నియమాలన్నీ శ్రీశంకరులు చెప్పగా సుధన్వుడు రాసుకొని 'మహానుశాసనం' అనే పేరుతో గ్రంథం తయారుచేశాడు. ఆసక్తి రేకెత్తించే మరోక అంశం మనకు కాంచీపురంలోని వరదరాజస్వామివారి దేవాలయంలో దర్శనమిస్తోంది 'కుడియాంతన్దళం' అనే గ్రామానికి 'శంకరాచార్యపురం' అలాగే 'సురుట్టిల్' అని పేర్లు ఉన్నట్లు అక్కడి శాసనాల అధ్యయనం వెల్లడయిన విషయాన్ని 1919లో ప్రచురితమైన ఒక నివేదిక పేర్కొంది. అలాగే క్రీస్తుశకం 1507 నాటి శ్రీవీరనరసింహదేవ కాలానిదైన రాగిరేకులోని వివరాల ప్రకారం 'కుడియాంతండలం' అనే ప్రదేశాన్ని అప్పటి పీఠాధిపతులు శ్రీ మహదేవ సరస్వతిస్వామివారికి ఆనాటి విజయనగర ప్రభువు బహూకరించినట్టు తెలుస్తున్నది. ఆ గ్రామం



సురుట్టిల్‌కు పశ్చిమ దిక్కులో ఉంది. ఇంత ప్రాచీనత ఉన్న ఈ మఠ కార్యక్రమాలు ఇప్పుడు మనదేశంలోనే కాదు అన్ని ప్రపంచ దేశాలకు విస్తరించాయి. ధార్మికసేవలు నిర్వహిస్తూ, భక్తులకు మార్గదర్శనం చేస్తున్నాయి.

## సత్యనారాయణ క్షేత్రం నుంచి సత్యవ్రత క్షేత్రానికి

కాగా.. ఈ ఏడాది ఏప్రిల్ 30న. శ్రీ ఆది శంకరుల 2534వ జయంతిని పురస్కరించుకొని దుడ్డు సత్య వెంకట సూర్య సుబ్రహ్మణ్య గణేశ్ ద్రావిడ్‌కు సన్యాసదీక్షను ప్రస్తుత కంచి పీఠాధిపతులు అనుగ్రహిస్తున్నట్లు పీఠం శ్రీకార్యం (కార్యనిర్వహణాధికారి) గత నెల 25న ప్రకటించారు. వేదాధ్యయనం, శాస్త్ర పరిచయంలో శిష్య స్వామి అసమాన ప్రతిభ గురించి కూడా ఆయన ఆ ప్రకటనలో వెల్లడించారు. దీక్షాప్రదానం రోజున చేసిన ఏర్పాట్లు అందరినీ మంత్రముగ్ధుల్ని చేశాయి. దీనికోసం ఎంపిక చేసిన ముహూర్తం అద్వితీయం. గురువు సమక్షంలో శిష్యస్వామి ఎలాంటి జంకు లేకుండా పంచభూతాల సాక్షిగా 'ఓం... సన్యస్తం మయ' అని ప్రకటన చేయగానే భక్తుల ఆనందాతిశయం మిన్నంటింది. బ్రహ్మచర్యం నుంచి సన్యాసదీక్షకు సిద్ధమైన ఆ బాలపెరియవ(స్వామి) వదనంలో శంకరుల దీక్షను దర్శించిన వారికి... ఉత్తమానంద స్థితి అక్కడే సిద్ధించింది. ఈ సందర్భంగా ఒక ముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించాలి. వరాలకు వ్రతాలకు సంబంధం ఉంది. అన్నవరంలో శ్రీసత్యనారాయణ వ్రతం చేస్తే వరాలు లభిస్తాయని పేర్కొంటూ, సత్యవ్రతం పాటించకపోతే వచ్చే కష్టాల గురించి వ్రతకథ చెబుతోంది. అలాగే ముక్తికి సత్యవ్రతానికి ఉన్న విడదీయరాని సంబంధాన్ని 'చాందగ్యోపనిషత్తు' వివరించింది. కాంచీపురిలో సత్యవ్రతేశ్వరుడి ఆలయం ఉంది. ఆ ఊరికి 'సత్యవ్రతక్షేత్రం' అనే పేరు ఉంది. శ్రీ కంచి కామకోటి మఠం బిరుదావళిలో .. సత్యవ్రత



నామాన్ని 'కాంచి దివ్య క్షేత్ర' అని చెప్పడం జరిగింది. మహా సామ్రాజ్యాన్ని ఇచ్చినా కంచిక్షేత్ర వాసులు సత్యాన్ని విడనాడరని నాయనార్లు కీర్తించారు. అన్నవరం సత్యనారాయణ క్షేత్రం నుంచి సత్యవ్రతక్షేత్రమైన కంచికి వచ్చి సన్యాసం స్వీకరించిన శిష్యస్వామి నామం ముందు 'సత్యం' అని చేర్చడం ఎంతో సమంజసంగా ఉంది. అంతేకాదు 'కచటపాది విధానం'లో 'సత్య' అనే పదం 71ని సూచిస్తుంది. శ్రీ శిష్యస్వాములు కంచి కామకోటి పీఠాన్ని 71వ అధిపతిగా అధిష్ఠించబోతున్నారు. 'నడిచే దైవంగా' జగత్ ప్రసిద్ధి చెందిన శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారు ప్రస్తుత స్వామివారికి 'శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి' అని నామకరణం చేశారు. వారి సత్యవ్రతం సర్వజన విదితం. ఇప్పుడు నామధేయానికే 'సత్యం' అనే విశేషణాన్ని అలంకరించి 'శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి'గా శిష్యస్వామికి ప్రస్తుత పీఠాధిపతులు నామకరణం చేయడం ముదావహం.

## ఆద్యంతం నేత్రపర్వం

ఈ దీక్షా స్వీకారోత్సవం జరిగిన ప్రదేశ విశిష్టతను క్లుప్తంగా తెలుసుకుందాం. అంబికకు 'లలితా త్రిశతి'లో 'కామకోటి నిలయ' అనే పేరు ఉంది. ఇక్కడ ఆ తల్లి గురురూపిణి, బ్రహ్మవిద్యా స్వరూపిణి. ఆమె చిదాకాశరూపంలో వ్యాప్తి చెంది ఉంది. ఆమె 'ఈషణాత్రయాన్ని (ధనేషణ, పుత్రేషణ, లోకేషణ) హరింపజేస్తుంది. శిష్యస్వాములకు



అద్వైత ప్రతిపాదకాలైన మహావాక్యాల ఉపదేశం ఆ దేవాలయంలోని పంచగంగ సరస్సు తీరంలో జరిగింది. కంచి కామకోటి పీఠంలో నాలుగు మహావాక్యాలను బోధించడం ఒక విశిష్టత. గురుశిష్యుల కలయిక సమయంలో పక్షులు తమ కిలకిలారవంతో ఆ రూపంలో విహరిస్తున్న దేవతలుగా కనిపించడం అపూర్వ సాక్ష్యం. అలాగే శిష్యుని శిరస్సుపై సాలగ్రామాన్ని గురుస్వామి ఉంచి అభిషేకించినప్పుడు అన్నవరంలో కుంభవృష్టి కురవడాన్ని యాదృచ్ఛికంగా భావించలేం.

శిష్యస్వామి సన్యాలదీక్ష కార్యక్రమం సందర్భంగా 10వేల మంది ఆ సరస్సు దగ్గర ఆశీనులయ్యారు. కాంచీపుర వీధుల నిండా భక్తజన సందోహం కనిపించింది. శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారికి దేశప్రధాని నరేంద్రమోదీ తన ప్రార్థనలు అందజేసి, ఈ దీక్షాకార్యక్రమ మహత్తును కొనియాడారు. శ్రీస్వామివారిని గుజరాత్ రాష్ట్ర పర్యటనకు ఆహ్వానించారు. అనేకమంది ప్రముఖులు హాజరైన ఈ వేడుకకు తమిళనాడు గవర్నర్ ఆర్. ఎన్. రవి భక్తునిగా రావడం విశేషం. 'బాసర అమ్మవారికి అమూల్యమైన సేవలు అందించిన శిష్యస్వామి పీఠాన్ని అధిరోహించడం తెలంగాణ ప్రజలందరికీ సంతోషదాయకం, గర్వకారణం' అని తన ఆనందాన్ని వ్యక్తపరచిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధన్యులు.

**లంక వేంకట సుబ్రహ్మణ్యం**
**పూర్వ శ్రీకార్య నిర్వహణాధికారి**
**తిరుమల తిరుపతి దేవస్థానం**



"గొప్ప సుకృత పుణ్యపరిపాక విశేషం చేత ఈరోజు అన్నవరం పుణ్యక్షేత్రం నుండీ మహానుభావులుగా, త్యాగము యొక్క ప్రతీకగా, త్యాగము యొక్క శిఖరముగా, సేవ యొక్క ప్రతిబింబంగా స్వామివారి యొక్క అనుగ్రహంతో మనకు లభ్యమైన సత్య వేంకట సూర్య సుబ్రహ్మణ్య గణేశ్ ద్రావిడ్ గారు, శ్రీసత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి స్వామివారిగా మనందరి మనసుకి ఆనందము, ఆహ్లాదము కలిగిస్తున్నారు. గురువుగారు దొరికారు. దొరికిన గురువుగారికి భక్తులందరూ కూడా ఈ సత్సందర్భాన్ని సదుపయోగం చేసుకుని మనసా వాచా కర్మణా మీవంతు చేయగలిగిన సేవాకార్యక్రమాన్ని తప్పనిసరిగా చేసి మానవ జీవితంలో చరితార్థులు కావాలి. మీ మానవజీవితం ధన్యం కావాలి."

– శిష్యస్వీకార మహోత్సవ సందర్భంగా
స్వామివారి సందేశం

# కంచి పీఠం గురు పరంపర



1. శ్రీ ఆదిశంకరాచార్యులు (482 బీసీ–477బీసీ)
2. శ్రీ సురేశ్వరాచార్య (477 బీసీ–407 బీసీ )
3. శ్రీ సర్వజ్ఞాత్మనేంద్ర సరస్వతి (407 బీసీ–364 బీసీ )
4. శ్రీ సత్య బోధేంద్ర సరస్వతి (364 బీసీ–268 బీసీ )
5. శ్రీ జ్ఞానానందేంద్ర సరస్వతి (268 బీసీ–205 బీసీ)
6. శ్రీ శుద్ధానందేంద్ర సరస్వతి (205 బీసీ–124బీసీ )
7. శ్రీ ఆనంద జ్ఞానేంద్ర సరస్వతి (124బీసీ–55 బీసీ)
8. శ్రీ కైవల్యానంద యోగేంద్ర సరస్వతి (55 బీసీ –28 ఏడీ )
9. శ్రీ కృపా శంకరేంద్ర సరస్వతి (28 ఏడీ –69 ఏడీ )
10. శ్రీ సురేశ్వరేంద్ర సరస్వతి (69 ఏడీ–127 ఏడీ )
11. శ్రీ శివానంద చిద్ఘనేంద్ర సరస్వతి (127 ఏడీ –172 ఏడీ )
12. శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి (172 ఏడీ–235 ఏడీ )
13. శ్రీ సచ్చిదానందేంద్ర సరస్వతి (235 ఏడీ–272 ఏడీ )
14. శ్రీ విద్యాఘనేంద్ర సరస్వతి (272–317)
15. శ్రీ గంగాధరేంద్ర సరస్వతి (317–329)
16. శ్రీ ఉజ్జ్వల శంకరేంద్ర సరస్వతి (329–367)
17. శ్రీ సదాశివేంద్ర సరస్వతి (367–375)
18. శ్రీ యోగతిలక సురేంద్ర సరస్వతి (375–385)
19. శ్రీ మార్తాండ విద్యాఘనేంద్ర సరస్వతి (385–398)
20. శ్రీ మూక శంకరేంద్ర సరస్వతి (398–437)
21. శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి–(437–447)
22. శ్రీ బోధేంద్ర సరస్వతి (447–481)
23. శ్రీ సచ్చిత్సుఖేంద్ర సరస్వతి (481–512)
24. శ్రీ చిత్సుఖేంద్ర సరస్వతి (512–527)
25. శ్రీ సచ్చిదానంద ఘనేంద్ర సరస్వతి (527–548)
26. శ్రీ ప్రజ్ఞా ఘనేంద్ర సరస్వతి (548–565)
27. శ్రీ చిద్విలాసేంద్ర సరస్వతి (565–577)
28. శ్రీ మహాదేవేంద్ర సరస్వతి–(577–601)
29. శ్రీ పూర్ణబోధేంద్ర సరస్వతి (601–618)
30. శ్రీ బోధేంద్ర సరస్వతి– (618–655)
31. శ్రీ బ్రహ్మానంద ఘనేంద్ర సరస్వతి (655–668)
32. శ్రీ చిదానంద ఘనేంద్ర సరస్వతి (668–672)
33. శ్రీ సచ్చిదానంద సరస్వతి (672–692)
34. శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి–(692–710)
35. శ్రీ చిత్సుఖేంద్ర సరస్వతి–(710–737)
36. శ్రీ చిత్సుఖానందేంద్ర సరస్వతి (737–758)
37. శ్రీ విద్యా ఘనేంద్ర సరస్వతి–(758–788)
38. శ్రీ అభినవ శంకరేంద్ర సరస్వతి (788–840)
39. శ్రీ సచ్చిద్విలాసేంద్ర సరస్వతి (840–873)
40. శ్రీ మహాదేవేంద్ర సరస్వతి–(873–915)
41. శ్రీ గంగాధరేంద్ర సరస్వతి–(915–950)
42. శ్రీ బ్రహ్మానంద ఘనేంద్ర సరస్వతి–(950–978)
43. శ్రీ ఆనంద ఘనేంద్ర సరస్వతి (978–1014)
44. శ్రీ పూర్ణ బోధేంద్ర సరస్వతి–(1014–1040)
45. శ్రీ పరమశివేంద్ర సరస్వతి–(1040–1061)
46. శ్రీ సంద్రానంద బోధేంద్ర సరస్వతి(1061–1098)
47. శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి–(1098–1166)
48. శ్రీ అద్వైతానంద బోధేంద్ర సరస్వతి (1166–1200)
89. శ్రీ మహాదేవేంద్ర సరస్వతి–(1200–1247)
50. శ్రీ చంద్రచూడేంద్ర సరస్వతి–(1247–1297)
51. శ్రీ విద్యా తీర్థేంద్ర సరస్వతి(1297–1385)
52. శ్రీ శంకరానందేంద్ర సరస్వతి (1385–1417)
53. శ్రీ పూర్ణానంద సదాశివేంద్ర సరస్వతి(1417–1498)
54. శ్రీ వ్యాసాచల మహాదేవేంద్ర సరస్వతి (1498–1507)
55. శ్రీ చంద్రచూడేంద్ర సరస్వతి–(1507–1524)
56. శ్రీ సర్వజ్ఞ సదాశివ బోధేంద్ర సరస్వతి(1524–1539)
57. శ్రీ పరమశివేంద్ర సరస్వతి–(1539–1586)
58. శ్రీ ఆత్మబోధేంద్ర సరస్వతి (1586–1638)
59. శ్రీ భగవన్నామ బోధేంద్ర సరస్వతి (1638–1692)
60. శ్రీ అద్వైతాత్మ ప్రకాశేంద్ర సరస్వతి (1692–1704)
61. శ్రీ మహాదేవేంద్ర సరస్వతి–(1704–1746)
62. శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి–(1746–1783)
63. శ్రీ మహాదేవేంద్ర సరస్వతి–(1783–1813)
64. శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి–(1813–1851)
65. శ్రీ సుదర్శన మహాదేవేంద్ర సరస్వతి(1851–1891)
66. శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి–(1891–1907)
67. శ్రీ మహాదేవేంద్ర సరస్వతి–(1907 ఫిబ్రవరి 7–1907 ఫిబ్రవరి 13)
68. శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతి–(1907 ఫిబ్రవరి 13–1994 జనవరి 8)
69. శ్రీ జయేంద్ర సరస్వతి (1954 – 2018 ఫిబ్రవరి 28)
70. శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి (1983 – ప్రస్తుత పీఠాధిపతి)
71. శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి(2025 ఏప్రిల్ 30 నుంచి (ఉత్తరాధికారి))



# శ్రీశ్రీశ్రీ కంచి కామకోటి పీఠం 71వ ఆచార్యులు

**పూర్వాశ్రమ నామధేయము:** దుడ్డు సత్య వేంకట సూర్య సుబ్రహ్మణ్య శర్మ

**జననము :** 29-04-2001(వృష నామ సంవత్సర చైత్ర బహుళ ఏకాదశి)

**జన్మస్థలము :** తుని, ఆంధ్రప్రదేశము

**తల్లితండ్రులు:** బ్రహ్మశ్రీ దుడ్డు శ్రీనివాస సూర్య సుబ్రహ్మణ్య ధన్వంతరి, అలివేలుమంగాదేవి

**బాల్యం:** ఎల్‌కేజీ మొదలు – 5వ తరగతి వరకు అన్నవరములో (తెలుగు మీడియం)అధ్యయనము, తదుపరి రాజమండ్రి-2018 ఓపెన్ స్కూల్ 10వ తరగతి పరీక్షలలో ఉత్తీర్ణత (ఇంగ్లీషు మీడియం).

**శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారి మొట్టమొదటి సందర్శనం:** 2006లో ఉపనయనము చేసుకుని, 2009వ సంవత్సరములో ఒకానొక సుదినమున కాంచి స్వామివారి దర్శనార్థము తమ తాతగారితో వెళ్ళిన చిన్నారి గణేష్ శర్మను దూరము నుండే స్వామివారు చూసి దగ్గరకు పిలిచి అనుగ్రహపూర్వకముగా వివరములనడిగారు.

**వేదాధ్యయనము ప్రారంభం:** వేదాధ్యయనము చేయించాలని తాతగారు అడగగా "మీది అన్నవరము కదా, అక్కడకు దగ్గరలో ద్వారకాతిరుమల క్షేత్రము నందు మా మఠానుయాయి, రత్నాకర్ భట్ శర్మ ఋగ్వేద సలక్షణ ఘనపాఠిగారు వేంకటేశ్వరస్వామి సేవలో ఉన్నారు. వారి వద్ద వేదాధ్యయనమునకు పంపించవలసినదిగా సూచించారు. అచిరకాలములో శ్రావణమాస ఉపాకర్మ పూర్తి చేసుకొని అనూరాధా నక్షత్రమున వేదాధ్యయనమును శ్రీ రత్నాకర భట్ శర్మగారి వద్ద ప్రారంభించారు.



**ఋగ్వేద ఘనాన్తము పూర్తి :** వేదాధ్యయనము మొదలు పెట్టిన గణేష్ శర్మ ద్రావిడ్ గురు శుశ్రూష గావిస్తూ వారి వద్ద ఋగ్వేద సంహితా, ఐతరేయబ్రాహ్మణము, ఆరణ్యకము, ఉపనిషత్తులను పూర్తి చేశారు. అటు పిమ్మట పద–క్రమ–జట–ఘన అధ్యయనము గావించారు.

**వేద పరీక్షలు:**

* వేద శాస్త్ర పరిషత్ – రాజమండ్రి (ఘనాంతము)
* వేద విజ్ఞాన పీఠం – ధర్మగిరి, తిరుమల(పూర్వభాగము)
* ఉత్తరాంధ్ర వేద విద్యా ట్రస్టు – విశాఖజూట్నం (ఘనాంతము)
* సఖ్యాభివర్ధక సభా – సిరిపల్లె (ఘనాంతము)
* మైసూరు – (క్రమాంతము)

అధ్యయనానంతరం కంచి కామకోటి పీఠం, మహబూబ్‌నగర్ (పాలమూరు)లో రెండు నెలల నివాసము, వేదపారాయణము చేస్తూ స్వామివారి సేవలో కొంతకాలం గడిపారు.

**2022 బాసర:**

శ్రీశ్రీశ్రీ జ్ఞానసరస్వతి దేవస్థానము, బాసర, నిర్మల్ జిల్లా, తెలంగాణలో ఋగ్వేద పారాయణదారునిగా సేవలు అందించడం మొదలుపెట్టారు. ఉద్యోగమున చేరిన తొలి రోజులలోనే స్వామివారు మహబూబ్ నగరు మకాంలో ఉన్నప్పుడు సందర్శించి, వేదాధ్యయన సంపూర్తి మరియు ఉద్యోగారంభము లను స్వానువారికి నివేదించి, వారి ఆయోదాశీస్సులను పొందారు.

**సంస్కృతాధ్యయనము:**

నిజామాబాద్‌లో కమ్మంపల్లి సతీశాచార్య వారి వద్ద సంస్కృతము మరియు వేదార్థాధ్యయనమును గావించారు. వారి ధర్మపత్ని విదుషీమణి శారదమ్మగారి వద్ద సంస్కృత సంభాషణమును అభ్యసించారు. బాల్యములోనే మేనమామగారి వద్ద శబ్దమంజరీ, ధాతురూపావళి, సమాసకుసుమావళి ఇత్యాదుల అధ్యయనము చేసిన గణేష్ శర్మకు సులభముగా అతి తక్కువ సమయములోనే సంస్కృత ప్రతిభ వికసించినది.

**2022 జులై:**


కాకినాడలో చాతుర్మాస్య సందర్భమున ప్రాతిశాఖ్యసదస్సులో పాల్గొని స్వామివారి అనుగ్రహాశీస్సులను పొందారు.

**2023 డిసెంబర్:**

కాశీయాత్ర భాగంగా నిజామాబాద్ మకాంలో ఉండగా స్వామివారు బాసర సరస్వతీ దర్శనము చేసుకున్నారు. ఆ మరుసటి రోజు స్వామివారి వద్ద తీర్థప్రసాదములు స్వీకరించిన గణేస్ ద్రావిడ్ శర్మ సంస్కృతాభ్యాసమున ప్రగతినీ, వేదార్థాధ్యయనమున అభిలాషను, ఇరువురు ఛాత్రులకు ఋగ్వేద పదపాఠమును బోధించుటను నివేదించగా స్వామివారు ఆమోదించి ఆశీర్వదించారు. పరమాచార్యస్వామివారి ఆరాధనోత్సవములలో పాల్గొనమని అనుగ్రహపూర్వకమైన ఆదేశాన్ని ఇచ్చారు.

**2024 జనవరి:**

హైదరబాద్ స్కందగిరిలో పరమాచార్యస్వామివారి ఆరోధనోత్సవములలో భాగముగా ఋగ్వేద సంహితాపారాయణలో పాల్గొన్నారు. అదే సమయములో శ్రీ గణేష్ శర్మకు



వేదాంత శాస్త్రములో ఆసక్తి కలిగింది. పారాయణ పరిసమాప్త్యనంతరము స్కందగిరి మకాంలో తరచుగా స్వామివారిని దర్శించుకుంటూ తన అధ్యయనము కొనసాగిస్తున్న గణేష్ శర్మకు స్వామివారు తీర్థ-క్షేత్రములను సందర్శించమని సూచన ఇచ్చారు. ఆ తీర్థయాత్రలో భాగముగా 'తండలము' (స్వామివారి పూర్వాశ్రమ గ్రామము), 'కాకవాకము' 'శూలమేని' అగ్రహారములను కూడా సందర్శించారు.

**2024 మార్చి:**

తిరుపతి మకాంలో స్వామివారి ఆదేశానుసారము 10రోజుల నివాసము చేస్తూ జయేంద్రసరస్వతీ స్వామివారి ఆరాధనోత్సవములలో భాగంగా జరిగిన శాస్త్రార్థసభలలో పాలుపంచుకొని శ్రిష్టి లక్ష్మీప్రసన్నాంజనేయ శర్మ(శర్మ) గురువుగారిని తొలిసారి కలిశారు.

**2024 ఏప్రిల్:**

బాసర సరస్వతీ అమ్మవారికి స్వయముగా అభిషేకము చేసుకొని, స్వామివారి ఆదేశము మేరకు కాంచీపురమున ఉన్నత విద్యాభ్యాసము కొఱకై వెళ్ళుటకు అనుజ్ఞను అర్థించి, అమ్మవారి నిర్హేతుకకృపకు ప్రణమిల్లి, ఆనందముగా కాంచీపురమునకు పయనమయ్యారు. కాంచీపురము చేరుకొని శ్రీకామాక్షీ అమ్మవారి దర్శనము చేసుకొని కామకోటిపీఠస్థ పరమాచార్య మరియు జయేంద్ర సరస్వతీ స్వాముల వారల బృందావనములను సందర్శించారు.

**2024 ఏప్రిల్ నుండి 2025 ఏప్రిల్:**

అధ్యయన విషయాలను స్వామివారు స్వయముగా నిర్దేశించి, విధి-విధానములను, గురు-బోధకులను, ప్రణాళికను సమకూర్చి, వారి పర్యవేక్షణలో శాస్త్రవిద్యను ప్రారంభించారు. ఈ సమయములో యజుర్వేదము మరియు సామవేద అధ్యయనము కూడా పూర్తి చేశారు.

**2025 ఏప్రిల్ 30వ తేదీ:**

అక్షయ తృతీయ దివ్య ముహూర్తమున శ్రీ గణేష్ ద్రావిడ్ శర్మకు పూజ్యశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారు శ్రీ కామాక్షి అమ్మవారి ఒడిలో పంచగంగా దివ్య తటాకము ఒడ్డున సన్న్యాస దీక్షను ప్రసాదించి కంచి కామకోటి పీఠానికి 71వ ఆచార్యులుగా 'శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి' అని నామకరణం చేసి ఆశీర్వదించారు.



**N Chandrababu Naidu** @ncbn · 1h

శ్రీ కంచి కామకోటి పీఠం ఉత్తరాధికారిగా సన్యాస దీక్ష స్వీకరించిన శ్రీ దుడ్డు సత్య వెంకట సూర్య సుబ్రహ్మణ్య గణేశ ద్రావిడ్ కు మనఃపూర్వక శుభ అభినందనలు తెలియచేస్తున్నాను. అన్నవరం క్షేత్రానికి చెందిన శ్రీ గణేశ శర్మకు ఇంతటి పవిత్ర బాధ్యత నెరవేర్చే అవకాశం లభించడం ఆదిశంకరుల అనుగ్రహం. మన రాష్ట్రానికి చెందిన వ్యక్తి శ్రీ కంచి కామకోటి పీఠానికి ఉత్తరాధికారిగా సన్యాస దీక్ష తీసుకోవడం మనకు గర్వకారణం. వారికి మరొక్క మారు నా శుభ అభినందనలు తెలియచేస్తున్నాను.





# విశ్వావసు సంవత్సర ఆశీర్వచనం

***ఆదిత్యాయచ సోమాయ మంగళాయ బుధాయచ ।***
***గురు శుక్ర శనిభ్యశ్చ రాహవే కేతవే నమః ॥***
***శ్రీ వేంకటనివాసాయ శ్రీనివాసాయ మంగళం ।***

యుగయుగములుగా మనము ఈ సంవత్సర ప్రారంభ ఉత్సవాన్ని ఆచరిస్తున్నాము. ఈ యుగాది విశ్వావసు నామ సంవత్సరం.

విశ్వావసు అనేది ఒక గంధర్వుడి పేరు. కన్యలను అనుగ్రహించి, మాతృశక్తిని ప్రసాదించే దేవత. ప్రభవాది 60 సంవత్సరాలని మనం ఒక్కొక్క సంవత్సరం పంచాంగ పఠనం చేస్తూ జరుపుకుంటూనే ఉంటాము. మనుషులులకు అరవై సంవత్సరాలు పూర్తి అయినప్పుడు షష్ఠిపూర్తి చేసుకుని, సకల దేవతల, నవగ్రహ దేవతల ఆశీర్వచనంతో పూర్ణాయుర్దాయమనే రెండో చక్రం ప్రారంభమౌతుంది. ఉగాది సమయంలో పంచాంగ పఠనం చాలా ముఖ్యం. తిథి, వార, నక్షత్ర, యోగ, కరణాలు పంచాంగంలోని పంచ అంగాలు. ఆ వివరాలు మనం సంకల్పంలో చెప్పుకుంటే తిథి వలన శ్రేయస్సు, ఐశ్వర్యం కలుగుతుంది. 'వారాతి ఆయుష్మ వర్ధనం' పూజ చేసేటప్పుడు ఫలానా వారం అని చెప్పినప్పుడు ఆయుష్మ అభివృద్ధి అవుతుంది. నక్షత్రాతే హరతే పాపం' ఏ నక్షత్రమో చెప్తే మన పాపాలన్నీ నశిస్తాయి. 'యోగతే రోగ నివారణం' ఆనందయోగం, గతీపాతయోగం, యతీపాత



వంటి యోగాలు సంకల్పంలో చెప్పడం వలన అనారోగ్యం పోతుంది. 'కరణాత్ కార్య సిద్ధిశ్చ' భద్రాకరణం మొదలుగా అనేక కరణాల పేర్లు ఉన్నాయి. వాటిని చెప్పడం వల్ల తలపెట్టిన మంచి కార్యక్రమాలు అన్నీ నిర్విఘ్నంగా కొనసాగుతాయి. అలా పంచాంగంలో ఉండే పంచ అంగాలను ప్రతినిత్యమూ మనం నిర్వర్తించే పూజ, జపం, హోమాలలో సంకల్పంలాగా చెప్పుకోవాలి. 'దేశకాల సంకీర్త్యాః' అంటారు. కృష్ణాగోదావర్యోః మధ్యప్రదేశే అని దేశకాల సంకీర్తనం చేయాలి. శ్రీ వేంకటేశ్వరస్వామికి సమక్షంలో ప్రతినిత్యం పంచాంగ పఠనం జరగడం మన హిందూధర్మ సంస్కృతికి గొప్ప ఆదర్శంగా ఉంది. ఆయనది శ్రవణా నక్షత్రము. ఆయన సింహాసనములో ఆసీనులుగా ఉన్నప్పుడు ప్రతినిత్యం ఉదయం ప్రంచాంగ శ్రవణం చేస్తారు. అది అద్భుతమైన కార్యక్రమం.

ఉగాది రోజు ప్రసాదం కూడా ప్రత్యేకమైనది. మన సనాతన వైదిక ధర్మములో ఒక్కొక్క పండుగకు ఒక్కొరకమైన ప్రసాదాలు ఉంటాయి. ఉగాది పచ్చడిలో వేసే చింతపండు, వేపపూత, పచ్చిమామిడికాయ, బెల్లము మంచి వజ్రదేహాన్ని కలిగిస్తాయి. దీర్ఘాయుష్షును, ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తాయి. 'శతాయుః వజ్రదేహాయ సర్వసంపత్కరాయ సర్వారిష్ట వినాశాయా నింబ కందళ భక్షణం' అలా ఉగాది రోజు పంచాంగ శ్రవణం, ప్రసాద స్వీకరణ ముఖ్యమైనవి. ఈ ఉగాది పచ్చడి ఇంట్లో చేసుకున్నా, లేదా సమిష్టిగా చేసుకున్నా నవగ్రహ దేవతా ప్రసాదంగా మనం స్వీకరించాలి.

ఈ విశ్వావసు నామ సంవత్సరం మంచి ఫలితాలను ఇచ్చినా, కొన్ని విషయాలలో జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉంది. ప్రారంభ దినములలో షష్ఠగ్రహకూటమి దాని తర్వాత పంచగ్రహకూటమి ఉండటం వలన దేశప్రజలందరమూ చాలా జాగ్రత్తగా ఉండి, దేశంలో శాంతి, సమృద్ధి కోసం నవగ్రహపూజలు విశేషంగా చేయాలి. 1960వ దశకంలో ఇలాంటి పంచ, షష్ఠగ్రహ కూటములు ఏర్పడ్డప్పుడు మహాస్వామివారు భక్తులను నవగ్రహస్తోత్రం పఠించమని, నవగ్రహపూజలు, నవగ్రహ ప్రదక్షిణలు చేయమని ఆదేశించారు. తమిళంలో ఉన్న 'కోళదుభ్యం' అనే నవగ్రహస్తోత్రాన్ని కూడా పఠించమని చెప్పారు. ఈ స్తోత్రంలో నవగ్రహదేవతలు మనకి మంచి చేయాలని, మంచి ఫలితాలు ఇవ్వాలని ఆ పద్యాల సారాంశంగా మనకు తెలుస్తుంది. కాబట్టి మనం అది గుర్తు పెట్టుకుని, పంచాగశ్రవణం చేసి, నవగ్రహస్తోత్రం చేసి ప్రసాదం స్వీకరించాలి.



నవగ్రహదేవతారాధన విశేషంగా చేసి, వ్యక్తిగతంగా కూడా మనం మంచిగా ఉండాలి. సమాజము, దేశము భద్రంగా, సుభిక్షంగా ఉండాలి అని కోరుకోవాలి. ప్రార్థనలో మన కోరికలు మనకు ఉంటాయి. వాటితో పాటు దేశంకోసం కూడా భగవంతుని ప్రార్థన చేయాలి.

అందరూ కూడా ఐకమత్యంతో ఉండాలనీ, భారతదేశము, సమస్త ప్రపంచము సస్యసమృద్ధిగా ఉండి, ప్రజలందరూ కూడా ఆయురారోగ్య ఐశ్వర్యములతో, మంచి భావాలతో, ఆలోచనలతో ఉండాలని శ్రీవేంకటేశ్వరస్వామి 'శ్రియః కాంతాయ కళ్యాణ నిధయే నిధయేర్థినామ్ శ్రీవేంకట నివాసాయ శ్రీనివాసాయ మంగళం' అని ప్రార్థిస్తున్నాము.

***జయ జయ శంకర హర హర శంకర***



# శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి రామాయణ పాఠశాల - రామతత్త్వానికి విద్యారంభం



పాశ్చాత్య విధివిధానాలు, విద్య అలవరచుకుంటున్న నేటి తరం భారతీయ సంస్కృతికి, విలువలకు దూరం అవుతున్న వాస్తవం మనందరికీ తెలిసిన విషయం. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నమైన తర్వాత పిల్లలకు మన పురాణ, ఇతిహాసాల గురించి, అందులో ఉన్న విలువలు, నీతి గురించి చెప్పేవారు కూడా కరవవుతున్నారు. ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాలు మన పురాణేతిహాసాలు, ధర్మంలోనే ఉన్నాయన్నది నిర్వివాదం. నైతిక వర్తన, ధర్మబద్ధత, క్రమశిక్షణ, సత్యం, న్యాయం, క్షమ, సహనం వంటి విలువలకు మన పురాణేతిహాసాలే చుక్కాని వంటివి. అందులోని సారాంశం కేవలం కథలు కాదు, ఒక వ్యక్తి నడవవలసిన ధర్మ మార్గానికి నిర్దేశకాలు. మన పురాణేతిహాసాలు, సంస్కృతి, ఆచారవ్యవహారాలకు సంబంధించిన విద్యను ఆధునిక విద్యతో పాటుగా అందించడం నేటి అవసరం.

ముఖ్యంగా ఆదికావ్యమైన రామాయణంలో రాముడిని అభివర్ణించేటప్పుడు "రామో విగ్రహవాన్ ధర్మః" అంటారు. అంటే ధర్మం మూర్తీభవించిన స్వరూపం రాముడు. ఒక కుమారుడిగా, భర్తగా, రాజుగా ఎలా జీవించాలో ఆచరించి చూపిన వ్యక్తి ఆయన. రామాయణంలో కుటుంబ సంబంధాలు, సామాజిక బాధ్యతలు, సామాజిక నేపథ్యంలో ధర్మాన్ని అనుసరించడానికి సంబంధించిన నైతిక విలువలు కనిపిస్తాయి. సోదరుల మధ్య ఉండవలసిన ప్రేమను, విశ్వాసాన్ని, గౌరవాన్ని, భార్యాభర్తల మధ్య అనుబంధాన్ని, రాజుగా చేయవలసిన విధులను, నమ్మకమైన బంటు ఎలా ఉండాలనే దానికి ఉదాహరణగా రామాయణంలో పాత్రలు కనిపిస్తాయి. లక్ష్మణుడు, భరత శత్రుఘ్నులు, హనుమ, సుగ్రీవుడు, విభీషణుడు వంటి సానుకూల



పాత్రలతో పాటు రావణుడు వంటి ప్రతికూల పాత్రలు ఈ ఆది కావ్యంలో కనిపిస్తాయి. వ్యక్తి ఎలా జీవించకూడదో, ఎంత విద్యను, ఐశ్వర్యాన్ని సంపాదించినా, అహంకార పూరితంగా ఉంటే ఏం జరుగుతుందో చెప్పేదే రావణుడి పాత్ర. నైతిక పరిధులను అధిగమించి, అధర్మంగా వ్యక్తి వ్యవహరిస్తే ఏం జరుగుతుందో శూర్పణఖ, రావణుడి జీవితాలు చెప్తాయి. ఇలా వ్యక్తి జీవనంలో అన్ని కోణాలనూ ఆవరించి, పరిశీలించి అతడు జీవించవలసిన విధానానికి మార్గదర్శనం చేస్తుంది కాబట్టే రామాయణానికి అంతటి ప్రాధాన్యత. అందుకే, అది కొన్ని యుగాలుగా భారతీయ జీవన స్రవంతిలో భాగంగా ఉంటూ, భారతీయుల జీవితాలను ప్రభావితం చేస్తూ వచ్చింది.

ఆధునిక కాలంలో వచ్చిన జీవన వేగంతో నేటి తరం వాటిని విస్మరించి జీవిస్తున్న నేపథ్యంలో వాటిని తిరిగి గుర్తు చేసుకోవలసిన అవసరం ఏర్పడింది. చిన్న వయసు నుండే పిల్లల మనస్సులో విషయాలు ప్రస్ఫుటంగా ముద్ర వేస్తాయి కనుక, మన భారతీయ సనాతన వైదిక ధర్మ జీవన విధానం ఏమిటనేది పిల్లలకి తెలపడం, నిత్య జీవన విధానంలో అలవాటు చేయడం, మనస్సులో ధర్మం పట్ల అభిమానం, గౌరవం ఉండేలా పోషించడం చాలా అవసరమైంది.

## నేటి కాలానికి ఇతిహాసాలు

భారతీయ పురాణేతిహాసాలు ఏ కాలానికైనా వర్తిస్తాయి. అమెరికాలో పుట్టిన వ్యక్తికైనా, ఆఫ్రికాలో పుట్టినవారికైనా అవి వర్తిస్తాయి. అవి కుటుంబ విలువలు, సామాజిక విలువలతో పాటు రాజకీయంగా నాయకులు ఎలా ఉండాలనే అంశాలను వివరిస్తాయి. కుటుంబం, సమాజం పట్ల బాధ్యత, నీతి, నిజాయతీ, సంయమనం, సహనం, ప్రేమతో కూడిన జీవనం అన్నవి సార్వత్రిక విలువలు. అందుకే, భవిష్యత్ తరాలకు వాటిని బోధించడం ద్వారా రామరాజ్యాన్ని స్థాపించుకోవచ్చు.

రామ రాజ్యం అంటే మతపరమైన అంశం కాదు, పైన పేర్కొన్న విలువల ఆచరణను కలిగిన ఆదర్శ సమాజం. కాబట్టి, భారతీయ పురాణేతిహాసాలను కేవలం ధర్మ గ్రంథాలుగా కాక, వ్యక్తిత్వ నిర్మాణ గ్రంథాలుగా చూడటం నేటి అవసరం.

## శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి రామాయణ పాఠశాల

అటు సమకాలీన ఆధునిక విద్యతో పాటు, రామాయణంపై ప్రత్యేక దృష్టి పెట్టి మన సంస్కృతి, వారసత్వాలను కలిపి సమగ్ర విద్యగా నేటి తరానికి అందిస్తూ, నేటి విద్యావిధానంలో ఉన్న లోటుపాట్లను తొలగించి పరిపూర్ణత కలిగించేందుకు ఏర్పాటు చేసిన పాఠశాలే శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి రామాయణ పాఠశాల.

శ్రీ కంచి ఆచార్యుల ఆశీర్వచనంతో స్థాపితమైన శ్రీ ప్రత్యక్ష ఛారిటబుల్ ట్రస్ట్ (రిజిస్టర్డ్) విద్య, వేదం, వైద్య సేవలను దేశవ్యాప్తంగా అందిస్తోంది. ఈ ట్రస్ట్ ప్రారంభించిన ప్రముఖ సంస్థలలో ఒకటి శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి రామాయణ పాఠశాల. చెన్నై–బెంగళూరు




ప్రధాన రహదారిపై నజరత్పేట్, పూన మల్లెలో ఉన్న ఈ పాఠశాల, ప్రస్తుత విద్యాసంవత్స రానికి (2025-2026) అడ్మిషన్లను ఆహ్వానిస్తోంది. ఈ పాఠశాలలో 12వ తరగతి వరకు CBSE విద్యావిధానాన్ని అనుసరిస్తారు. 4వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయి.

పాఠశాలలో విద్యార్థులకు పరంపరాగత విలువలతో పాటు ఇతిహాసలను బోధిస్తారు. రామోదంతం, చంపూ రామాయణం, రఘువంశం వంటి కావ్యాల పఠనంతోపాటు, రామ భుజంగ స్తోత్రం, రఘువీర గద్యమ్, హనుమాన్ చాలీసా, సంక్షేప రామాయణం వంటి స్తోత్రాల అధ్యయనం జరుగుతుంది. వాల్మీకి రామాయణంలోని ప్రముఖ భాగాలు పిల్లలకు అర్థమయ్యే విధంగా నేర్పిస్తారు. రామాయణ ప్రవేశికను వివిధ భాషలలో తులసీ రామాయణ (హిందీ), కంబ రామాయణం (తమిళం) మొదలైన వాటిలో పరిచయం చేస్తారు. విద్యార్థులు సాత్త్విక జీవనశైలిని అలవాటు చేస్తూ, సంధ్యా వందనం, సమీదాధానం, బ్రహ్మయజ్ఞం వంటి నిత్య కర్మలను పాఠించేందుకు శిక్షణ ఇస్తారు. ఆధ్యాత్మిక విద్యతో పాటు ఆధునిక విజ్ఞానంగా కంప్యూటర్ సైన్స్ వంటి విషయాలలోనూ పాఠాలు నేర్పిస్తున్నారు.

భారతీయ సంస్కృతి, వేద పరంపరల పరిరక్షణకు అంకితమైన ఈ పాఠశాల, ఆధునిక విద్యతో పాటు సనాతన విలువలతో కూడిన సమగ్ర విద్యను అందిస్తోంది. చేరే వారికి కొన్ని షరతులు వర్తిస్తాయి.

**మరిన్ని వివరాల కోసం డాక్టర్ వి. నాగరాజన్ (9894641226) లేదా రమేష్‌ను (94442 10338) సంప్రదించవచ్చు.**



# మూకపంచశతి ఆర్యాశతకం

- బాలాత్రిపురసుందరి చిర్రావూరి

**శ్లో॥** లోలహృదయోఽస్మి శంభోర్లోచనయుగలేన లేహ్యమానాయామ్ ।
లాలితపరమశివాయాం లావణ్యామృతతరంగమాలాయామ్॥ ॥ 38 ॥

**భావం :** పరమశివుని లాలించుచున్న, శివుని రెండుకన్నులచే నాకబడుచున్న సౌందర్యామృత తరంగముల యొక్క మాలయైన అమ్మవారి యందు అసక్తముగల హృదయము కలవాడను అగుచున్నాను.

**బాలమనోజ్ఞా :** "గృహిణీ గృహముచ్యతే" అని ఆర్యోక్తి. లోకకార్యములయందు తలమునకలై తన గృహానికి చేరిన భర్తయగు పరమశివుని అమ్మవారు లాలనగా సపర్యలు చేస్తుందట. ఇది గృహిణీ కర్తవ్యమని సాధారణజనులకు తన క్రియ ద్వారా బోధిస్తోంది ఆ తల్లి. అమ్మవారి వద్ద కేవలం చేతిలోనో లేదా పాదాల యందు మాత్రమే అమృతము లేదు. అమృతపు తరంగాల మాల ఆ తల్లి. అటువంటి అమృతాన్ని శివుడు తన కన్నుల యొక్క చూపులతోనే ఆస్వాదిస్తున్నాడట. అటువంటి ఆ తల్లి యందు నా మనస్సు నిలబడిపోయింది అని మూకకవి శివశక్తులను కలిపి భావన చేయాలని మనకి ఉపదేశిస్తున్నారు.

**శ్లో॥** మధురకరసహచరచికురైర్మదనాగమసమయదీక్షితకటాక్షైః ।
మండితకమ్పాతీరైర్మంగలకందైర్మమాస్తు సారూప్యమ్ ॥ ॥ 39 ॥

**భావం :** అమ్మవారి ముంగురులు తుమ్మెదల వలె నల్లనైనవి. కాదివిద్యాసమయదీక్షితములైన చూపులు గల, మంగళములకు జన్మహేతువైన ఆ కామాక్షీతల్లితో నేను సమాన రూపాన్ని పొందుదును గాక.

**బాలమనోజ్ఞా :** అమ్మవారి యొక్క ముంగురులయందు తుమ్మెదలు ఝుంకారము చేస్తూ పరిభ్రమించటం వలన ఆ తుమ్మెదలకు అమ్మవారి ముంగురుల వర్ణమైన నలుపు సిద్ధించి అవి నల్లగా మారిపోయాయని కూడా భావించవచ్చు. కామాక్షి అనగా తన కన్నుల యందు మన్మథుని నిలిపినది. కాదివిద్యను ఉపాసించే వాడు మన్మథుడు. కాదివిద్యను ఉపాసించు సమయాచారదీక్షితులకు అమ్మవారి కన్నులే పరమాచార్యములు. అటువంటి ఆ కామాక్షి కంపానదీతీరమును అలంకరించి ఉన్నది. ఆమెయే అన్ని శుభములకు జన్మస్థానము. అట్టి అమ్మవారితో నేను సారూప్యాన్ని పొందుదును గాక.

श्रीचन्द्रशेखरेन्द्रसरस्वतीविश्वमहाविद्यालयः

# Sri Chandrasekharendra Saraswathi Viswa Mahavidyalaya (SCSVMV)

Deemed to be University | Accredited by NAAC with 'A' Grade
Sponsored and run by Sri Kanchi Kamakoti Peetam Charitable Trust



ACCREDITED WITH GRADE A NAAC

# ADMISSIONS OPEN!

## 2025 - 2026

### UG Programmes

**B.E.** (Full Time) CSE / Civil / ECE / EEE / Mechanical
(Part Time) Civil / ECE / EEE / Mechanical
(Approved by AICTE)

- **B.A.M.S.** Bachelor of Ayurvedic Medicine and Surgery (Approved by NCISM)
- **B.Ed** Bachelor of Education (Approved by NCTE)
- **B.Sc.** Cyber Security / Data Science / Computer Science / Computer Science with Cognitive Systems / Chemistry / Physics / Mathematics (w/ Computer application)
- **B.C.A.** Bachelor of Computer Applications
- **B.Com.** General / Computer Application
- **B.B.A.** Bachelor of Business Administration
- **B.A.** Sanskrit * / English

### PG Programmes

- **M.B.A.** Master of Business Administration
- **M.C.A.** Master of Computer Applications
- **M.E.** Power System / CSE / Engineering Design / Embedded System Technologies (Full-time / Part-time)
- **M.S. / M.D.** Ayurveda (Approved by NCISM)
- **M.A.** Sahitya / Nyaya / Vyakarana / Advaita Vedanta
- **M.Sc.** Physics / Chemistry / Mathematics
- **M.A.** Sanskrit *

### Allied Health Sciences

- **B.P.T.** Bachelor of Physiotherapy
- **B.Optom.** Bachelor of Optometry
- **B.Sc.** Cardiac Technology / Radiology and Imaging Technology / Dialysis Technology

Upto 75% waiver in Tuition Fee* under merit scholarship scheme
*T&C Apply

### B.E. Hons. / Minor Degrees

- Artificial Intelligence and Machine Learning
- Cyber Security
- Data Science
- Electric Vehicles
- Internet of Things (IoT)
- Sensor Technology
- 3D Printing
- Robotics
- Microgrid Technology
- Electrical & Computer science
- Universal Human Values
- VLSI Design
- 5G communication systems
- Image Processing and Computer Vision
- Drone Technology

WiFi Enabled Campus

Wellness Center

Vibrant Sports & Culturals

Accessible Gym

**Excellent Placement Facilities!**


kanchiuniv.ac.in
**Apply Online!**

* ODL (Open Distance Learning) is also available

Contact: +91 96290 32323 | +91 96290 01144 | +91 80980 01630 (Ayurveda)

Campus Address: Sri Jayendra Saraswathi Street, Enathur, Kanchipuram, Tamil Nadu, India - 631561

# శ్రీ కామకోటివాణి
## ప్రత్యేక సంచిక




వెల - 250 రూపాయలు
(Postage 50 రూపాయలు అదనం)

ప్రత్యేక సంచిక కోసము
సంప్రదించవలసిన వివరాలు:

**శ్రీ కంచి కామకోటి క్యాంపు**

Email ID - srikamakotivaani@gmail.com



## For Sri Kamakoti Vaani Subscription



**Bank Details:**

**Account Name:**
Sri Kamakoti Touryatrika Trust SKV
Bank: ICICI Bank
Account No.: 440705000345
IFSC Code: ICIC0004407
UPI ID – SRIKAMAKOTIVAANI@icici

**Subscription**

₹ 480 INR (India)
₹ 5000 INR
(Lifetime, for 10 years)

e-mail id -
srikamakotivaani@gmail.com

Scan me!

Sri Kamakoti Vaani subscription payment gateway.

Donors may please contact:
**Prayaga Srinivas : 800 800 1335**

JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA

**SRI CHANDRAMOULEESWARAYA NAMAHA**



## SHRI KANCHI KAMAKOTI PEETAM
### JAGADGURU SHANKARACHARYA SWAMIGAL
### SHRIMATAM SAMSTHANAM

1, SALAI STREET, KANCHIPURAM, TAMILNADU - 631502 INDIA

**www.kamakoti.org**

**fb.me/srikamakoti**

**youtube.com/kanchimath**

**twitter.com/kanchimatham**

**instagram.com/kanchimutt**

Koo

**koo @kamakoti**

**www.kamakoti.tv**

**www.kanchimuttseva.org**

# ESEVA PORTAL

for Online Puja Bookings & Contributions

JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA JAYA JAYA SHANKARA HARA HARA SHANKARA

# శ్రీ చంద్రశేఖరేంద్ర సరస్వతీ విశ్వ మహావిద్యాలయ

# Sri Chandrasekharendra Saraswathi Viswa Mahavidyalaya



(Deemed to be University u/s 3 of UGC Act 1956)
(Accredited by NAAC with 'A' Grade)

**Kanchipuram – 631561, Tamil Nadu**

Sponsored and run by Sri Kanchi Kamakoti Peetam Charitable Trust

## ANVIKSHIKI SCHOOL OF LAW FOR WOMEN

*Empowering Women Through Legal Education*

## ADMISSION OPEN *

**Join a legacy of excellence and shape the future of justice!**

**B.A. LL.B. (Hons.) B.B.A. LL.B. (Hons.) LL.B. (Hons.)**

- Preference in admission based on CLAT score
- Expert Faculty & Legal Professionals
- Moot Courts | Legal Aid Clinics
- Dedicated Law Library
- Exclusively for Women
- Merit Scholarships Available#
- Hostel facility available



# T&C Apply

**96290 32323**
**98427 54984**

**Approval awaited from Bar Council of India*

**Apply online @ www.kanchiuniv.ac.in**

-Registrar i/c



భవ ఎవ భవాన్ ఇతి మే నితరాం
సమాజాయత చేతసి కౌతుకితా,
మమ వారయ మోహ మహాజలధిం
భవ శంకర దేశిక మే శరణం.